www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 03 | జూన్ | 2025
పేజీలు 8

## ప్రజల ఆశలకనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి



-కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని
-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

2 లో

### సిఎం నేతృత్వంలో
# రైజింగ్ తెలంగాణ



-పేదల సంక్షేమమే లక్ష్యం
-ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు
- రైతుల కోసం భూ భారతి
-మహిళల కోసం ఇందిరా మహిళా శక్తి
-తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి



**ప్రజాపక్షం/ఖమ్మం :** సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రైజింగ్ తెలంగాణగా రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తుందని సంక్షేమం, అభివృద్ధితో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పాలన

మిగతా 2లో..

### తెలంగాణ అన్ని రంగాల్లో
# దూసుకుపోతోంది

- ప్రజా సంక్షేమమే ధ్యేయం
- అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు
-తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మల
-అమరులకు నివాళులు
జాతీయపతాకం ఆవిష్కరణ





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దూసుకుపోతోందని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగుతోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్‌పి రోహిత్‌రాజ్‌తో కలిసి అమర వీరులకు

మిగతా 2లో..

# విలువలు గల నేత పోటు ప్రసాద్





-ప్రజా ఉద్యమ నిర్మాణమే సరైన నివాళి
-పోటు ప్రసాద్ స్మారక స్థూపాన్ని ఆవిష్కరించిన పువ్వాడ

**ప్రజాపక్షం/ఖమ్మం :** సమకాలిన రాజకీయాల్లో విలువలు కలిగిన నేతగా పోటు ప్రసాద్ పేరొందారని సుదీర్ఘ కాలం ప్రజా ఉద్యమాలలో పని చేసిన ఆయన చిరు విమర్శకు కూడా తావివ్వలేదని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ శాసన సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఒక త్యాగాల కుటుంబంలో జన్మించిన పోటు ప్రసాద్ పోరాట వారసత్వాన్ని కొనసాగించారని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని పర్ణశాల సమీపంలో సిపిఐ ఖానాపురం హవేలీ శాఖ ఏర్పాటు చేసిన పోటు ప్రసాద్ స్మారక స్థూపాన్ని సోమవారం పువ్వాడ

మిగతా 2లో..



# సిఎం నేతృత్వంలో రైజింగ్ తెలంగాణ



(మొదటిపేజీ తరువాయి)
సాగుతుందని అభివృద్ధి పథంలో ఖమ్మంజిల్లాను అగ్రపదాన నిలిపేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా సోమవారం ఖమ్మం పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అంతకు ముందు తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే అగ్ర స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. సమగ్ర పథకాలకు రూపకల్పన చేసి ప్రపంచ స్థాయిలో మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు పారదర్శక సుపరిపాలన అందిస్తున్నామన్నారు. సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రీన్ ఎనర్జీ, పారిశ్రామికాభివృద్ధి, టూరిజం పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి 55వేల ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు ఈ ప్రభుత్వం దన్నుగా నిలిచిందన్నారు. 2030 నాటికి 20వేల మెగా వాట్ల సామర్థ్యం కలిగిన పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఇప్పటి వరకు మహిళలకు రూ.167.89 లక్షల రూపాయలు ఆదా చేశామని ఆయన తెలిపారు. సిలెండర్ పై రూ. 500లు సబ్సిడీ ఇస్తున్నామని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్దిదారునికి ఐదు లక్షలు అందజేస్తామని ఇందిరామ మహిళాశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఆర్థిక దన్నుగా నిలుస్తున్నామన్నారు. మధిర నియోజక వర్గంలో ఇందిరా డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. రైతు రుణ మాఫీ, రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నామని పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి రూ 500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందని ఆయిల పాం సాగును పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా 25 వేల ఎకరాలను స్థిరీకరణ చేశామని యాతాలకుంట టన్నెల్ , పాలేరు లింక్ కెనాల్ పనులు వేగంగా చేస్తామని ఆయన తెలిపారు. రఘునాథపాలెం మండలంలో సాగునీటిని అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. బోనకల్ మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఖమ్మంలో ఖిల్లా రోప్‌వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం తదితర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిపి సునీల్ దత్, ఎంఎల్ఎ మాలోత్ రాందాస్ నాయక్, డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి, డిఎఫ్‌వో సిద్దార్థ్ విక్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలకనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** ప్రాణ త్యాగాలతో, సబ్బండ వర్గాల పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి సాధించి, నీళ్లు, నిధులు, నియామకాల డిమాండ్ అమలైనప్పుడే తెలంగాణ ప్రజలు ఆశించిన తెలంగాణ సాకారం అవుతుందని, ఆ దిశగా పాలకులు తమ కార్యాచరణను అమలు చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ ఉద్యమ అమరులకు నివాళులర్పించారు, సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో కూనంనేని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి తొలి, మలి దశ ఉద్యమానికి కొత్తగూడెం ప్రాంతమే నాంది పలికిందని, ఇక్కడ ప్రారంభమైన ఉద్యమం ప్రతిఒక్కరిలో స్ఫూర్తిని నింపి రాష్ట్ర సాధనకు బాటలు వేసిందన్నారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రంకోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐనేనని, ఉద్యమాన్ని తారాస్థాయికి చేర్చి ప్రజల్లో, కేంద్రంలో కదలిక తెచ్చింది సిపిఐనేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో ఆ ఉద్యమ ఫలాలను ప్రజల దరిచేర్చే విధంగా ఉద్యమాలతో ప్రభుత్వాలపై వత్తిడి చేసే భాధ్యతను సిపిఐ స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిర్బంధాలు లేని స్వేచ్ఛాయుత పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, అలాంటి తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనూ స్వేచ్ఛలేని నిర్బంధాలతో కూడిన పదేళ్ల పాలన నుంచి విముక్తి లభించినప్పటికి ఉద్యమ ఫలాలు ప్రజల దరిచేరాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో నిటిపారుదల, విద్యుత్, మౌలిక సదుపాయాల వంటి అంశాల్లో అభివృద్ధి జరుగుతున్నప్పటికి అది మరింత వేగంపుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆశలకు అనుగుణంగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి నిధులు వెచ్చిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, ధనలక్ష్మి, ఎస్ కె ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పోలీసు శాఖ అధ్వర్యంలో సోమవారం ఘ నంగా నిర్వహించారు. స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీసు కమిషనర్ సునిల్‌దత్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అమరుల త్యాగాలను కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. తొలుత పోలీసు సిబ్బంది కవాత్ నిర్వహించగా వారి నుంచి వందనం స్వీకరించారు. ఈసందర్భంగా పోలీసుశాఖలో ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు, ఏసిపిలు, వివిధ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, ఏఆర్, స్పెషల్‌పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకుపోతోంది

(మొదటిపేజీ తరువాయి)
ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం జాతీయజెండాను ఆవిష్కరించి గౌరవవందనం సమర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోని అందరి చూపును ఆకర్షిస్తోందన్నారు. ఇదంతా అమరుల త్యాగఫలమే అని, వారి త్యాగాలు చిరస్మరణీయం అన్నారు. తెలంగాణను ప్రపంచ అగ్రశ్రేణి రాష్ట్రంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైజింగ్ 2047 విజన్‌తో ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇందులో భాగంగా అర్హత గల పేదలందరికీ సంక్షేమ పథకాలను దరిచేర్చడం, సుపరిపాలన అందించడం వంటి చర్యలకు పూనుకుంటుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా కోటిమంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో ప్రభుత్వం ఉందని, ఆర్టిసి ఉచిత ప్రయాణం, రూ.500లకే వంటగ్యాస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు పథకాలతో పాటు సంపన్నులతో సమానంగా తెలంగాణ ఆడబిడ్డలతో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పెంట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా క్యాంటెన్లు, మహిళా సంఘాలతో 600 బస్సులు కొనుగోలు చేయించి ఆర్‌టిసిలో అద్దెకు పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందించామన్నారు. రైతులను కష్టాల నుండి గట్టెంక్కించేందుకు గానూ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోనికి వచ్చిన 8 మాసాల్లోనే 25 లక్షల35వేల964 మంది రైతులకు రూ.20,617 కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పారు. రైతు భరోస క్రింది ఎకరాకు రూ.12వేలు అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నామన్నారు. వరికి రూ.500 బోనస్ ఇవ్వడంతో పాటు రైతుకూలీలకు మేలు చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం చేకూర్చేందుకు గానూ ప్రభుత్వం పారదర్శకంగా కులగణన నిర్వహించిందన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గానూ తొలి ఏడాదిలోనే 60వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు సృష్టించామన్నారు. సువిశాలమైన ప్రాంగణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టునట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యామిషన్, పేదకుటుంబాల వారికి శాశ్వత గూడు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్లు, గిరిజనులు పోడు భూములు సాగు చేసుకునేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం, హైదరాబాద్‌కు అంతర్జాతీయ హంగులు చేకూరుస్తున్నామని, అభివృద్ధి ప్రణాళికలో రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. విశ్వవేదికపై తెలంగాణను ఆవిష్కరించేందుకు కృషి, హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్‌లు నిర్వహించేందుకు చర్యలు వేగంగా సాగుతున్నాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు పలు కార్యక్రమాలు సాగుతున్నట్లు తెలిపారు.



సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతీ ఎకరా తడిచేందుకు పనులు సాగుతున్నాయన్నారు. సీతమ్మ సాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్టు కొరకు 3123 ఎకరాల భూ సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. పెద్దవాగు, కిన్నెరసాని, తాలిపేరు ఆయకట్టు 34060 ఎకరాలకు నీటి సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ఆర్అండ్‌బి ద్వారా రూ.415 కోట్లతో 108 రహదార్ల పనులు చేపట్టగా ఇంకా 33 పనులు నడుస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు గానూ కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట, భద్రాచలం నుండి కాళేశ్వరం వరకు జాతీయ రహదారి పనులు మంజూరీ కానున్నాయన్నారు. పాండురంగాపురం నుండి మల్కనగిరి వరకు రైల్వే నిర్మాణ పనులు మంజూరయ్యాయని, తొలిదశగ పాండురంగాపురం నుండి సారపాక వరకు పనులు చేయాలని కోరినట్లు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంగా రూ.3805 కోట్లన నిధులతో విద్యుత్ ఉపకేంద్రాలు, రూ.3.67 కోట్లతో పనులు చేపట్టి వినియోగంలోనికి తెచ్చినట్లు చెప్పారు. రైతులకు మేలు జరిగే విధంగా భూ భారతిని తీసుకొచ్చామని, దీనివై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని సూచించారు. నిరుపేదలు నివశిస్తున్న మారుమూల ప్రాంతమైన ఈ జిల్లాలో శాంతి భద్రతలు, నేరాల నిరోదించడంలో, రహదారులు ప్రమాదాల నివారణతో పాటు మత్తు పదార్థాల నివారణ, సైబర్ నేరాల నిరోదించడంలో పోలీసు యంత్రాంగం తీవ్రంగా కృషి చేస్తుండటం అభినందనీయం అన్నారు. అధికారులు, ఉద్యోగులు జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు పనిచేయాలని కోరారు. ముందుగా తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ, రవాణాశాఖ, పశుసంవర్థకశాఖ, అగ్నిమాపక శాఖ, వైద్యశాఖలు చేపడుతున్న పలు కార్యక్రమాలపై చేసిన శకటాలను ప్రదర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం, విత్తుకొద్దీ పంట అనే నినాదంతో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. సమరయోధులను మంత్రి గౌరవంగా సన్మానించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం ఆర్‌డిఓ మధు, తహశిల్దార్ పుల్లయ్యతో పాటు అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# విలువలు గల నేత పోటు ప్రసాద్

(మొదటిపేజీ తరువాయి)
ఆవిష్కరించారు. స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా రంగాపురంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుల కుటుంబంలో జన్మించిన ప్రసాద్ విద్యార్థిగా ఖమ్మం వచ్చారని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర, జాతీయ నాయకునిగా పనిచేశారని ఆయన తెలిపారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘ కాలం సేవలు అందించిన పోటు ప్రసాద్ సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. పోటు ప్రసాద్ విద్యాభిలాషి అని విద్యా సంస్థల ఏర్పాటులో సైతం కీలక భూమిక పోషించారని పువ్వాడ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా పోటు ప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. శత వసంత ముగింపు సభ ఖమ్మంలో జరపాలని నిర్ణయించిన వారిలో ప్రసాద్ ఒకరని ఆ సంబురాలను చూడకుండానే ఆయన కనుమూశారని పువ్వాడ తెలిపారు. ప్రసాద్ తన జీవితకాలం ప్రజా ఉద్యమ నిర్మాణానికి పాటుపడ్డారని అనేక సందర్భాల్లో సానుకూల ఫలితాలను సాధించారని ఆయన తెలిపారు. ప్రజా ఉద్యమ నిర్మాణమే ప్రసాద్‌కు మనమిచ్చే ఘనమైన నివాళి అని పువ్వాడ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎస్‌కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, వరదా నర్సింహారావు, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, పోటు ప్రసాద్ తనయుడు రాజా సాత్విక్, పోటు ప్రసాద్ సతీమణి నిర్మల, పోటు ప్రసాద్ మాతృమూర్తి పోటు సక్కుబాయి, హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, పోటు పూర్ణచందర్‌రావు, సిపిఐ నాయకులు యానాలి సాంబశివరెడ్డి, పోటుప్రసాద్ స్నేహితులు, ఐఎంఏ పూర్వ అధ్యక్షులు డాక్టర్ బాగం కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు వల్లభనేని రామారావు, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, జాకీర్, ఉపేందర్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ప్రజాపక్షం/చింతకాని :** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. చింతకాని మండల కేంద్రంలో రూ.25 కోట్ల అభివృద్ధి కార్యక్రమానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు.చింతకాని మండల కేంద్రం నుండి నేరడ వరకు నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇందిరా డైరీ ద్వారా మధిర నియోజకవర్గ మహిళలను వ్యాపారవేత్తలుగా మారుస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు చింతకాని మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని గతంలో బస్సు రాకపోవడంతో ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. స్పందించిన భట్టి విక్రమార్క ఆర్టీసీ అధికారులను చింతకానికి మంగళవారం నుంచి బస్సు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఆత్మా కమిటి డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, తోటకూరి ప్రగతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మడుపల్లి భాస్కర్, చింతకాని సహకార సంఘం డైరెక్టర్ కిలారి మనోహర్‌బాబు, నాయకులు బందెల నాగార్జున, కొల్లి గోవిందరావు, ఒర్సు వీరభద్రం, బొర్రా ప్రసాద్, కాంద్ర పిచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ, చింతకాని చెన్నకేశవ దేవస్థానం ఛైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి

### -కలెక్టరేట్‌లో పతాకావిష్కరణ చేసిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు, ఉద్యోగులు కలిసి కట్టుగా పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా।। పి. శ్రీజ తెలిపారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా సమీకృత కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలతో పాటు ఉద్యోగులు అన్ని వర్గాల వారి దశాబ్దాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలైన భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీతో పాటు అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు క్రియాశీలకంగా పని చేయాలన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందాలని ఇందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మశ్రీ, ఎస్‌డిసి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జెఈఈ అడ్వాన్స్‌లో న్యూవిజన్ ప్రభంజనం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** దేశ వ్యాప్తంగా నిర్వహించిన జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల మరోసారి ప్రభంజనం సృష్టించింది. సోమవారం ప్రకటించిన ఫలితాల్లో ఆలిండియా ఓపెన్ కేటగిరిల్లో పేరాల ప్రణవ్ 497, కేటగిరిలో అజ్మీరా రోషిక్ మణిదీప్ ఐదవ ర్యాంకుతో ఖమ్మంజిల్లా చరిత్రలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. వివిధ కేటగిరిలల్లో వెయ్యి లోపు 16 మంది ఐదువేల లోపు 65 మంది విద్యార్థులుర్యాంకులు సాధించినట్లు కళాశాల ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. భూక్యా పీయూష్ వర్ధన్ 102, అజ్మీర్ జగిష 204, అంగోత్ షామ్ 205, భూక్యా యశ్వంత్ 394, గూడె కార్తీక్ సాయి 537, చంద్ర సాయికృష్ణ 556, గుగులోత్ నాయక్ 888, రామకౌషిక్ 953, పగిడిపల్లి చేతన్ చంద్ర 977, కంసాని మధురహాసిని చౌదరి 1026, భూక్యా శివనాగచైతన్య 1093, పొట్టిమూతి ఠాగోర్ 1151, పల్ల రోహిత్ 1194, బదావత్ అన్సుల్ హేమచంద్ర 1297, భూక్యా శ్రీధన్ తేజ్ 1323, బానోత్ కౌషిక్ 1377, ధర్మసోత్ రాహుల్ నాయక్ 1427, వడ్డమూడి అషిష్ 1433, అల్ల హేమంత్ 1683, పందేటి యశ్విన్ 1797, వాంకుడోత్ బిందు బాయ్ 1800, బానోత్ దీపిక 1941, బానోత్ మోహన్‌సాయి లక్ష్మి 1982 వంటి ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి ప్రతి ఏడాది ఐఐటిలో 44, ఎన్ఐటిలో 43, ఐఐఐటి, బిగ్‌షాట్ లో 20, ఎంబిబిఎస్‌లో 41 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి విద్యను అభ్యసిస్తున్నట్లు వారు తెలిపారు. రాబోయే నీట్ పరీక్షల్లో కూడా తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులను ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ కార్తీక్, ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు, అధ్యాపక బృందం అభినందించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా మధిర పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, సంఘాల కార్యాలయాల్లో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాంబాబు, మధిర కోర్టులో జడ్జి ఎన్.ప్రశాంతి, టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓ డి.రమేష్, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై లక్ష్మీ భార్గవి, విద్యుత్‌శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏడిఇ అనురాధ జాతీయ జెండాలన ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులు జెఏసి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందు జెఏసీ నాయకులు బెజవాడ రవిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ జెడ్పీ ఛైర్మన్, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పలు పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వివిధశాఖల అధికారులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రఘునాథపాలెం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి పురందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్వేత, పోలీస్ స్టేషన్‌లో సిఐ ఉస్మాన్‌షరీఫ్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆవిర్భావ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం అమర వీరులు చేసిన కృషిని కొనియాడారు. మండల పరిషత్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ అశోక్‌కుమార్, సూపరింటెండెంట్ సుధాకర్‌రెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



**ప్రజాపక్షం/చింతకాని :** చింతకాని మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనంతరాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంచు శ్రీనివాసరావు, నీటిపారుదలశాఖ కార్యాలయంలో డిఈ రాంప్రసాద్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో మానస, చింతకాని , నాగులవంచ సహకార సంఘాల్లో అధ్యక్షులు కొండపల్లి శేఖర్‌రెడ్డి, నల్లమోతు శేషగిరిరావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నాగుల్‌మీరా, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ ఆల్తాఫ్, గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు జెండా ఆవిష్కరించారు.

# జెఈఈ అడ్వాన్స్‌లో రెజొనెన్స్ ప్రభంజనం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** దేశ వ్యాప్తంగా నిర్వహించిన జెఈఈ అడ్వాన్స్ ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థుల జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. సోమవారం వెలువడిన ఫలితాలలో ఐఐటి, జెఈఈ విభాగం నందు టి. స్నేహమృదుల 89, బి. రాకేష్ 230, బి. అభినాయక్ 342, జే. మదన్ 371, జి. సురేష్ 577, బి. హర్షవర్ధన్ 906, బి. శ్యామ్ 1860, ఆర్. గురుప్రసాద్ 2097, గోపీచంద్ 2275, జి. దివ్యతేజ 2847 వంటి ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావు లు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధన అనుభవం కలిగిన మేనేజ్‌మెంట్ కారణమన్నారు. ఇంటర్‌తో పాటు జెఈఈ మెయిన్స్ అడ్వాన్స్డ్, నీట్ వంటి పోటీ పరీక్షలకు ఉత్తమ శిక్షణను ఇవ్వడం ద్వారా అద్భుత ఫలితాలను సాధించామన్నారు. సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను, తల్లిదండ్రులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జెఈఈ అడ్వాన్స్‌లో హార్వెస్ట్‌కు ఉన్నతశ్రేణి ఫలితాలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** దేశ వ్యాప్తంగా ఎన్‌టిఏ నిర్వహించిన జెఈఈ అడ్వాన్స్డ్ పరీక్షా ఫలితాల్లో హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నతశ్రేణి ఫలితాలు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం తెలిపింది. సోమవారం ప్రకటించిన ఫలితాలలో వివిధ కేటగిరిల్లో తమ కళాశాల విద్యార్థులు బి. సాయిచరణ్ 83, బి. సంజయ్ 207, ఎం. నాగయశ్వంత్ 393, బి. సిద్ధార్థ్ 395, డి. శ్రీనివాస్ గౌతమ్ రెడ్డి 686, వి.చరణ్‌గోపాలస్వామి 1092, బి. మోక్షజ్ఞ 1159, పి.క్రిష్‌సాత్విక్ 1163, ఎ. గణేష్ 1195, ఎస్‌కెహెచ్ జశ్వంత్ సాయి 1268, ఎన్. రాఘవేంద్ర నవనీత్ 2108, పి. ప్రేమవర్ధన్ 5078, వి. సాయిదీపక్ 6001, పి.శ్రీనాథ్ 14629 ర్యాంక్ సాధించినట్లు వారు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి లు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని వారు ఆకాంక్షించారు.

# జెఇఇ అడ్వాన్సుడ్‌లో పాగి శశాంక్ ప్రతిభ



**ప్రజాపక్షం/ మధిర :** దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర విద్యా సంస్థలైన ఐఐటి, ట్రిబుల్ ఐటి కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన జెఇఇ అడ్వాన్సుడ్ పరీక్ష ఫలితాల్లో ఆంధ్ర ప్రభ మధిర ఆర్‌సి రిపోర్టర్ పాగి బాలస్వామి కుమారుడు పాగి శశాంక్ అత్యంత ప్రతిభను కనబర్చి జాతీయస్థాయిలో ఎస్సీ క్యాటగిరి విభాగంలో 3,354 ర్యాంక్ సాధించాడు. శశాంక్ 1 నుండి 10వ తరగతి వరకు మధిర శ్రీ చైతన్య పాఠశాలలో చదివి పదవ తరగతిలో 10జిపిఏ సాధించి ప్రథమ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఇంటర్మీడియేట్ ఖమ్మం న్యూ విజన్ కళాశాలలో పూర్తి చేసి 986మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించాడు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఇపిసెట్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించాడు. జెఇఇ అడ్వాన్సుడ్‌లో ప్రతిభ కనబర్చిన శశాంక్‌ని పలువురు అధికారులు, వివిధ రాజకీయ పార్టీనేతలు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## రైతులకు జీలుగుల పంపిణీ



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మండలంలోని దెందుకూరు సహకార సంఘం నందు రైతులకు అధ్యక్షులు కోట వెంకటకృష్ణ చేదుల మీదుగా సోమవారం జీలుగు విత్తనాలు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు జీలుగులు సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ సామినేని రామనాధం, నన్నె బోయిన గంగరాజు, మచ్చ గోపి, గురవారెడ్డి, దోర్నాల రమేష్, సంఘం సభ్యులు అయితం ప్రసాద్, చావా కోటేశ్వరరావు, పూర్ణచంద్రరావు, ఒట్ల కృష్ణయ్య, ఎఇఒ ప్రవల్లిక, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

**ప్రజాపక్షం/ ముదిగొండ :** మండలంలోని మేడేపల్లి గ్రామపంచాయతీ నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పగడాల రమ్య జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు ఆంధ్ర రాష్ట్రంలో కలిసి ఉన్న తెలంగాణ రాష్ట్రం ఎన్నో అవమానాలను ఆటుపోట్లకు ఎదుర్కొని సొంత రాష్ట్ర ప్రయోజనాలను దూరం చేసుకుని రాష్ట్రాన్ని ఇబ్బందులు గురి చేసిన కొంతమంది దుర్మార్గుల చరసాల బంధీవుల నుండి స్వరాష్ట్రాన్ని సాధించుకుని స్వేచ్ఛ వాయువులు పిలిస్తున్నామని అన్నారు. స్వరాష్ట్రం కోసం కంకణ బదులై అహర్నిశలు స్వరాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలకు పాల్పడ్డారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామపంచాయతీ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహాలక్ష్మీ జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుల్లారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో వెంకటేశ్వర్లు, గిరిధావర్ మధు, పంచాయితీ కార్యదర్శులు, రాజకీయ నాయకులు పరసా వెంకటేశ్వర్లు, రంజా శ్రీను, మాజీ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీ సున్నం లలిత, మామిళ్ళపల్లి రామారావు, కొత్తూరు వెంకటేశ్వర్లు, చల్లా రాంబాబు, వద్దే సత్యం, పానుగంటి రాఘవులు, చల్లా రాంబాబు, పరస మాధవరావు, పెదగాండ్ల పుల్లారావు, గ్రామ పంచాయితీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/దమ్మపేట:** మండల కేంద్రమైన దమ్మపేటలోతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి తెలంగాణ కోసం అమరులైన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా, బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు .అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, సోయం వీరభద్రం, మండల బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, మాజీ శిషు సంక్షేమ శాఖ జిల్లా కోఆర్డినేటర్ తూత నాగమణి, దారా యుగంధర్, మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, జలగం వాసు, రావుల శ్రీను, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీను, మాజీ సర్పంచ్లు ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, తోట రాజు, ఆటో శ్రీను, బుడే, అబ్దుల్ జిన్నా, నాగరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి వీరయ్య, తాళ్ల వెంకటేశ్వరరావు, మహేష్, పాస్యం ప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు సత్య, వల్లెపు నాగేశ్వరావు, కోర్స వెంకటేశ్వరావు, కొలూరి నాగయ్య, సిద్దిని రాముడు, తోట శ్రీను, పండు, కిట్టు, లక్ష్మీ నారాయణ, రాజా, రాజేష్ కుమార్, వాడపల్లి నాని వున్నారు

## రాధమ్మకు నివాళి

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి భిక్షం సతీమణి రాధమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగ సోమవారం రాధమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబులు పాల్గొని, రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ లావుడ్యా సోనీ, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, ఏన్కూర్ మాజీ మండల అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్, జూలూరుపాడు మండలం నాయకులు కొడుమూరి కోటేశ్వరరావు, ధర్మరాజుల వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల ఫలమే ఈ తెలంగాణ

**- అమర వీరులకు ఘన నివాళి**
**- ఐటిడిఏ పిఓ రాహుల్**





**ప్రజాపక్షం/భద్రాచలం :** ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితంతో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటిడిఏ ఆవరణలో ఆయన అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లర్పించి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా పోలీస్ గౌరవవందనం స్వీకరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పిఓ మాట్లాడుతూ ప్రత్యేక సంస్కృతి సాంప్రదాయాల నడుమ జీవిస్తున్న గిరిజనులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు విద్యావైద్య, ఇంజనీరింగ్, మౌళిక వసతులు, సాగుతాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాల్లో సర్వతో ముఖాభివృద్ధి కృషి చేస్తున్నట్లు పిఓ తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఆశ్రమపాఠశాలల్లో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తూ విద్యారంగంలో వేగంగా ముందుకు సాగేందుకు చర్యలుచేపట్టామన్నారు. విద్యార్థులు సులభతరంగా పాఠాలునేర్చుకునేందుకు ఉద్దీపకం పుస్తకాన్ని తయారు చేయించి అందించినట్లు తెలిపారు. లెక్కలు, సైన్స్, ఇంగ్లీష్ లలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నటు చెప్పారు. 335 మంది మెరిట్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ప్రతిభను వెలికితీసామని, 202425 విద్యా సం.లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ప్రోత్సహకాలు అందించినట్లు తెలిపారు. ఐటిడిఏ పరిధిలోని పదవ తరగతి ఫలితాల్లో 26 గిరిజన విద్యాలయాలు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. లక్కీ డ్రా ద్వారా విద్యార్థులను గురుకులాలకు ఎంపిక చేశామని, క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడాపోటీల్లో పాల్గొనే చర్యలు చేపట్టామన్నారు. బిఇడి, డిఇడి కళాశాల ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులను తయారు చేస్తున్నామని, మంచి ఫలితాలు వస్తున్నట్లు తెలిపారు.రాజీవ్ యువవికాసం ద్వారా అర్హులైన వారికి రుణాలు, ఇందిరమ్మ సౌర గిరి వికాసం ద్వారా పోడు రైతులకు సోలార్‌తో నడిచే బోర్లు ఇస్తున్నామని, ఐటిడిఏల ద్వారా ఈ పథకాలు గిరిజనుల కోసం ప్రత్యేకంగా అమలు చేస్తామన్నారు. ట్రైకార్ రుణాలు, సబ్సిడి ద్వారా పలు రకాల యూనిట్లు అందించి గిరిజనులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొండరెడ్ల విభాగం ద్వారా వారిని పోత్సహిస్తున్నామన్నారు. విద్యావైద్యంతో పాటు మారుమూల ప్రాంతాల్లో ఇంజనీరింగ్ విభాగం ద్వారా పలు పనులు చేపడుతున్నామన్నారు. తల్లిపిల్లల ఆరోగ్యంపట్ల శ్రద్ధ, మత్స్యవిభాగం సొసైటీల సహకారంతో చేపల పెంపకం, అటవీ హక్కుల చట్టం ద్వారా పోడు భూములకు పట్టాలు,వాటిలో నీటి వసతికి బోర్లు వేయిస్తున్నట్లు చెప్పారు. భవిత సెల్ ద్వారా యువతకు శిక్షణ ఇప్పిస్తూ జీవితాల్లో స్థిరపడేలా చేస్తున్నామన్నారు. గిరిజన మ్యూజియంను మరింత బలోపేతం చేసేందుకుహైదరాబాద్‌లో జరిగిన మోటా న్యూ ఢిల్లీ సమావేశంలో రూ.1 కోటి మంజూరు చేసేందుకు అంగీకరించారన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు కలకాలం నిలిచేలా ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియంకు ఎనలేని ఆధరణ లభిస్తోందని, ప్రభుత్వపెద్దలతోపాటు, సందర్శకుల ప్రశంసలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, డిడి మణెమ్మ, గురుకులం ఆర్‌సిఓ అరుణ కుమారి, ఎస్ఓ భాస్కర్, హెచ్ఎన్‌టిసి ఉదయ్ కుమార్, డిటి ఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మి నారాయణ, ఏఓ సున్నం రాంబాబు, ఏటిడిఓ అశోక్‌కుమార్, జిసిడిఓ అలివేలు మంగతాయారు. మేనేజర్ ఆదినారాయణ, ఐటిడిఏ కార్యాలయం విభాగంలోని అధికారులు, సిబ్బంది, నర్సింగ్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్‌ను నిలిపివేశారని మహిళల ఆవేదన

**- టిజిబి బ్యాంక్ మేనేజర్‌పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్**



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తమ వితంతువు ఫెన్షన్ గత పది నెలలుగా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధిత మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా మధిర మండలం దెందుకూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి సుధా, పగిడిపల్లి కాంతమ్మ భర్తలు వివిధ కారణాలతో మృతి చెందగా వీరికి వితంతువు ఫెన్షన్ తెలంగాణ ప్రభుత్వం ఇస్తుంది. దీంతో వారు ఫెన్షన్‌పై ఆధారపడి నివసిస్తున్నారు. అయితే దెందుకూరు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్(టిజిబి) మేనేజర్ తీరుతో ఇల్లు గడవక పస్తులు ఉంటున్నామని, బ్యాంక్ మేనేజర్ రకరకాల కొర్రీలు పెట్టి మా ఫెన్షన్ ఆపివేశారని వారు ఆరోపించారు. అంజలి డ్వాక్రా గ్రూపులో సభ్యులుగా ఉన్న మేము ఒకరిద్దరు కట్టకుంటే వారి డబ్బులు కట్టేంత వరకు మీ ఫెన్షన్ ఆపి వేస్తామని బ్యాంక్ మేనేజర్ మమ్మల్ని వేధిస్తూ ఫెన్షన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కన్నీటి పర్యంతమవుతున్నారు. బ్యాంక్‌కి వెళ్లి మేము బ్యాంక్‌కి ఎటువంటి బాకీ లేమని మాకు ఫెన్షన్ ఇవ్వాలని దండాలు పెట్టినా మీ గ్రూపు సభ్యుల్లో ఓ ఇద్దరు డబ్బులు కట్టాలి, ఆ డబ్బులు కట్టించండి లేదా బయటకి వెళ్లిపోండని దురుసుగా మాట్లాడుతున్నారని చెప్పుకొచ్చారు. స్థానిక శాసనసభ్యులు, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క ప్రభుత్వం ఒంటరి మహిళలకు వితంతువు ఫెన్షన్ ఇస్తున్నా, డ్వాక్రా గ్రూపు నిబంధనల పేరుతో అకారణంగా మాకు ఫెన్షన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నా మేనేజర్‌పై చర్యలు తీసుకుని మాకు తగిన న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

**టిజిబి బ్యాంక్ మేనేజర్ వివరణ...**

దెందుకూరు తెలంగాణ గ్రామీణవికాస్ బ్యాంక్ మేనేజర్ వెంకన్న వివరణ ఇస్తూ మా బ్యాంక్ పరిధిలో 80గ్రూపులు ఉన్నాయని, అన్ని గ్రూపులు తీసుకున్న లోన్ పెండింగ్ లేకుండా వాయిదాలు చెల్లిస్తున్నారని చెప్పారు. అయితే ఒక అంజలి డ్వాక్రా గ్రూపు మాత్రమే ఇద్దరు మగ్గురు పెండింగ్ ఉన్నారని, గ్రూపు నిబంధనల ప్రకారం గ్రూపులో సభ్యులు ఎవరూ కట్టకపోయినా గ్రూపు మొత్తం బాధ్యత తీసుకుని చెల్లించాలని ఒప్పందాలు ఉన్నాయని తెలిపారు. దీంతో అకౌంట్‌ను హోల్డ్‌లో మాత్రమే పెట్టామని, గ్రూపు సభ్యులు మొత్తం బ్యాంకుకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించిన తర్వాత అకౌంట్‌ని హోల్డ్ నుంచి తీస్తామని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది సిపిఐ

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పేదలు, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమేనని సిపిఐ పార్టీని ఆదరించి ఉద్యమాలకు సహకరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కోరారు. పట్టణంలోని ఎన్టీఆర్, ద్వారకాపురి కాలనీలలో శాఖల మహాసభలు పాలకుర్తి వీరయ్య, ఎర్ర జాల రాజశేఖర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిధిగా హజరైన దండు మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ పేదలు, పీడితులు, రైతులు, కార్మికుల పక్షాన, అణగారిన వర్గాల కోసం అమరవీరుల త్యాగాలతో పోరాడుతూ ముందుకు సాగుతుందన్నారు. రానున్న కాలంలో సత్తుపల్లి ప్రాంతంలో ప్రజా సమస్యలపై మరిన్ని సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సత్తుపల్లి పట్టణ కార్యదర్శి నెంబర్ రామకృష్ణ మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో అనేక సమస్యలున్నాయని వాటి కోసం పోరాటం చేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కాలనీ శాఖ కార్యదర్శిగా పాలకుర్తి వీరయ్య, ద్వారకాపురి కాలనీ శాఖ కార్యదర్శిగా ఎర్రజల రాజశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొరకొప్పల స్వామి, ఆనంద్, ఎస్ కే షరీఫ్, పహారా, మనీ, రాజేష్, రాంబాబు, వెంకటేశ్వరరావు, రాజు, మనీ తదితరులు పాల్గొన్నారు.

# టివి చౌదరి ధన్యజీవి

**-ఐదవ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి**





**ప్రజాపక్షం/ఖమ్మం :** తుదిశ్వాస వరకు కమ్యూనిస్టు ఉద్యమ విస్తృతి కోసం, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన టివి చౌదరి ధన్యజీవి అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. టివి చౌదరి ఐదవ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలాన్ని పుణికిపుచ్చుకున్న టివి చౌదరి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం కృషి చేశారన్నారు. సుదీర్ఘ కాలం పాటు జిల్లా కార్యదర్శిగా సేవలు అందించిన ఆయన కమ్యూనిస్టు పార్టీ స్వర్ణయుగంలో పని చేశారన్నారు. నలుగురు శాసనసభ్యులు, ఇద్దరు పార్లమెంటు సభ్యులు ఖమ్మం జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న సమయంలో టివి చౌదరి జిల్లా కార్యదర్శిగా పనిచేశారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం టివి చౌదరి పరితపించారని ఆయన తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా రైతాంగ సమస్యలపై టివి చౌదరి పోరాడారన్నారు. తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నినదించిన టివి చౌదరి ధన్యజీవి అన్నారు.

**జాతీయ జెండా ఆవిష్కరణ...**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**అమరులకు నివాళి...**

సిపిఐ ఆధ్వర్యంలో అమరులకు నివాళులర్పించారు. ఖమ్మం పెవిలియన్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ అని ఈ సందర్భంగా హేమంతరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు సాంబశివరెడ్డి, తాటి నిర్మల, వీరన్న, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే తెలంగాణ

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య**



**ప్రజాపక్షం/మణుగూరు:** ఎందరో త్యాగ ధనుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య అన్నారు. సోమవారం సిపిఐ పార్టీ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా జాతీయ జెండాను బి. అయోధ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969లో అనేకమంది విద్యార్థులు, పోరాట నాయకులు అమరులైనారని, మలిదశ ఉద్యమం లో అనేకమంది సుమారు 1200 మంది విద్యార్థులు త్యాగాలు చేశారని, సకలజనులు తెలంగాణ రాష్ట్రం కోసం ఉవ్వెత్తున పోరాటం చేశారని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జాతీయ పార్టీని ఒప్పించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిందేనని జాతీయ పార్టీలో తీర్మానం చేసి, ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొని, అనేక ఉద్యమాలు నిర్వహించామని, మణుగూరు నుండి ఖమ్మం వరకు పాదయాత్ర కొనసాగించామని, నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు, పార్టీ ప్రజా సంఘాల ద్వారా పోరాటాలు పెద్ద ఎత్తున చేశామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ పాత్ర మరువలేనిదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, సొందే కుటుంబరావు, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, కార్యవర్గ సభ్యులు తోట రమేష్, జక్కుల రాజబాబు. కొత్తపల్లి సీతారాములు, మహిళ సమైక్య మండల కార్యదర్శి దుబ్బాక నిర్మల, కోడిమల సుజాత, ఎస్డీ. ఉమర్, బొజ్జ సదానందం, బోసెట్టి సంపత్, శ్రీకాకుళం వీరమల్లు, కోటయ్య వంగ పాపయ్య, లక్ష్మ య్య, లింగస్వామి, రాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయసాధనకై అడుగులేద్దాం

**- రాష్ట్రసాధనలో సిపిఐది కీలకపాత్ర**




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగాణ అమర వీరుల ఆశయాల సాధన దిశగా అంతా అడుగులేద్దామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాల్వంచలోని చంద్రా రాజేశ్వరరావు భవన్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి అమరులకు నివాళ్లర్పించారు. అనంతరం విశ్వనాధం మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు గుర్తించి స్వరాష్ట్రం కోసం చేపట్టిన పోరులు అగ్రభాగన సిపిఐ నిలిచిందన్నారు. ఉధ్యమాన్ని తారా స్థాయికి చేర్చి ప్రజల్లో, ఆ నాటి కేంద్రప్రభుత్వంలో కదలికి తెచ్చింది కూడా సిపిఐనే అని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు పాలనలో ఏ ఒక్కరికీ ఉద్యమ ఫలాలు అందలేదన్నారు. నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఫలాలు నిజమైన పేదల దరిచేర్చేందుకు కృషి చేయాలన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గత పాలకులు అప్పుల రాష్ట్రంగా మార్చారని, ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెద్దు పోకడలతో రూ.6లక్షల కోట్ల అప్పులను ప్రజల నెత్తిన రుద్దారని విమర్శించారు. అమరుల కలలు సాకారాం చేసేందుకు కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ప్రతీపేదవాని దరికి సంక్షేమ ఫలాలు చేరాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువవికాసం లబ్దిదారుల ఎంపిక పారదర్శంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, ప్రజా సంఘాల నాయకులు చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వర రావు, చెరుకూరి శేఖర్, మన్నెం వెంకన్న, నిమ్మల రాంబాబు, సుంకర రంగారావు, జకరయ్య, ఎస్‌ఏ రెహమాన్, కరీం, బానోత్ రంజిత్, సాయిలు శ్రీను, ఆవుల సతీష్, చంచలాపూరి శ్రీను, కొంగర అప్పారావు, భూక్యా చందులాల్ ఎర్రగడ్ల ప్రభాకర్, ఆదినారాయణ, రామాచారి, బిల్లా రంగయ్య, ఐలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** స్థానిక సారపాక బ్రిలియంట్ స్కూల్, జూనియర్ కళాశాల నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ద్విదశాబ్దాల దినోత్సవ వేడుకలు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ అవతరణ చారిత్రాత్మక ఘట్టం అని తెలంగాణ ప్రజలంతా ముక్తకంఠంతో కోరి సాధించుకున్న ఒక అపూర్వ విజయం అని, ఎందరో అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని తెలిపారు. దేశానికే దిక్సూచిగా ప్రగతి ప్రస్థానాన్ని తెలంగాణ రాష్ట్రం కొనసాగిస్తుందని అన్నారు. ఇంత గొప్ప విజయాన్ని సాధించినందుకు ప్రతి ఒక్క తెలంగాణా బిడ్డగా గర్వించాలన్నారు. ముమ్ముందు అన్ని రంగాల్లో కూడా ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జూలూరుపాడు పోలీస్ స్టేషన్ నందు జెండాను సిఐ ఇంద్రసేనారెడ్డి ఎగుర వేశారు. ఈకార్యక్రమంలో జూలూరుపాడు ఎస్ఐ బాదావత్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**ప్రజాపక్షం/కామేపల్లి:** రాష్ట్ర అవరణ దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లితో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం రాష్ట్ర అవతరణ వేడుకల విశిష్టతను వివరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి రవీందర్, ఎస్ఐ సాయికుమార్, ఏవో తారాదేవి, ఏపీవో శ్రీరాణి, వివిధ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల కేంద్రంలోగల ప్రభుత్వ కార్యాలయాలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి, మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌లు పాల్గొ న్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నెరవేర్చిన తెలంగాణ దేవత సోనియా గాంధీ జి అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అధికారం పోతుందని తెలిసిన తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన గొప్ప మానవతా మూర్తి ఆమె అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తూ, పేద మధ్యతరగతి ప్రజల అవసరాలను నెరవేరుస్తూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, ఉప సీఎం బట్టి విక్రమార్క నాయకత్వంలో దూసుకుపోతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్ఐను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బైరు గోపిని భాగ్యనగర్ తండా కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ రవి మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో అందరి సహాయ సహకారాలు ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు బానోత్ రాందాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, వాంకుడోత్ గాంధీ, రాంబాబు, గుగులోత్ గాంధీ పాల్గొన్నారు.

## విద్య, వ్యవసాయ రంగాలు కీలకమైనవి

**ప్రజాపక్షం/దమ్మపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రగతికి విద్య, వ్యవసాయ రంగాలు కీలకమైనవి అని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే జారే దమ్మపేట మండలం లింగాలపల్లి, గండుగులపల్లి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు గండుగులపల్లి రైతు వేదికలో నిర్వహించిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, వ్యవసాయశాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్లిష్ట స్థితిలో దేశ రాజకీయాలు




**-సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం**
**-హవేలీ మహాసభలో బాగం**

**ప్రజాపక్షం/ఖమ్మం :** దేశ రాజకీయాలు సంక్లిష్ట స్థితిలో ఉన్నాయని మతం, ఆర్థిక వ్యవహారాలు ఈ దేశ రాజకీయాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. మోడీ విధానాలు ప్రజలను మోసం చేస్తున్నాయని మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని ఖానాపురం హవేలీ ఏరియా మహాసభ సోమవారం స్థానిక సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. మహాసభకు ముందు సిపిఐ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. నానబాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ ప్రజలను వంచించే యత్నంలో మోడీ సర్కార్ రకరకాల ప్రయత్నం చేస్తుందని ఉగ్రవాదుల దాడి తదనంతర పరిణామాలను సైతం స్వార్థ రాజకీయాలకు వాడుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా మోడీ ట్రంప్ నియంత్రణలో పని చేస్తుందని ఆయన తెలిపారు. ఉగ్రవాదులు దాడి చేసి శత్రుదేశం కవ్వించిన రాజీపడ్డారు కానీ దేశ పౌరులుగా ఉంటూ ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న వారితో మాత్రం శాంతి చర్చలు లేవంటూ ఊచకోతకు పాల్పడి నరహంతక ప్రభుత్వంగా రూపుదిద్దుకుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి ప్రజలను పూర్తిగా విస్మరించి కార్పొరేట్ సేవలో మోడీ ప్రభుత్వం తరిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేయడంతో పాటు కొన్నింటిలో వైఫల్యం చెందిందని హేమంతరావు ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఆయన తెలిపారు. ప్రజలను సమీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాట మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. సమరశీల పోరాటాలకు ప్రజలను సిద్ధం చేస్తూ ముందుకు సాగాలని అందుకు మహాసభలు వేదిక కావాలన్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ, నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, వరదా నర్సింహారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి పెద్దపీట : ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండల విప్పలమడక గ్రామంలో వ్యవసాయ శాఖ,వ్యవసాయ యూనివర్శిటీ చేపట్టిన విత్తుకొద్దిపంట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులకు వ్యవసాయ యూనివర్శిటీనుంచి రైతులకు వరి వరంగల్–44 (సిద్ది) అనే రకం, 385 అనే రకం (ఎంజిజి 385) అనే రకాన్ని రైతులకు ఎమ్మెల్యే ద్వారా పంంఇపణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం యూనివర్శిటీ నుంచి యూనివర్శిటీలో తయారైన విత్తనాలను రైతు స్థాయిలో రైతులకి ఇచ్చి విత్తనాలను ఉత్పత్తి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు కరుణశ్రీ, అదేవిధంగా కెవికె శాస్త్రవేత్త ఉద్యానవనశాఖ అధికారి వేణు, మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్, సొసైటీ చైర్మన్, నాయకులు బొర్రా రాజశేఖర్, గాలి శ్రీనివాస రావు, కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు, వెంకటనర్సిరెడ్డి, మచ్చా వెంకటేశ్వరరావు, వ్యవసాయ విశ్వనాధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు వెంపటి కీర్తి, ఎస్.సైదులు, పరియాల వెంకన్న, నర్సయ్య, మేడా రాజేష్, ఆలూరి వాసంతి, రైతులు కొలికొండ వీరభద్రం, శారబంది, షేక్ మౌలాలి, గుత్తా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చటమే ప్రభుత్వ లక్ష్యం

**- బిల్లుపాడులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాగమయి**



**ప్రజాపక్షం/ తల్లాడ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కృషి చేయటం జరుగుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడకుల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెవవేర్చటం జరుగుతుందని , దానిలో భాగంగానే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు అందించటం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఎందరో అమరవీరులు అసువులు బాసారని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. సతుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కకి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### దాసరి శోభారాణికి నివాళులర్పించిన ఎమ్మెల్యే...

తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ విలేకరి దాసరి శ్రీను సతీమణి దాసరి శోభారాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం దశదినకర్మ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన సండ్ర

**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం పర్యటించారు. మండలంలోని అన్నారుగూడెం, గోపాలపేట గ్రామాల్లో పర్యటించిన ఆయనకు మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. అనంతరం పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంతో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్ధుల ప్రతిభ



**ప్రజాపక్షం/వైరా:** న్యూఏరా వారి న్యూలిటిల్ ఫ్లవర్ ఫౌండేషన్ విద్యార్థులు ఆదివారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఉన్నత ర్యాంకులు సాధించి విజయదుందుభి మ్రోగించారు. ఈ స్థాయిలో ఫలితాలు సాధించిన విద్యార్థులను వి.కుశల్ (165), ఎం.నాగయశ్వంత్(393), రాహుల్‌దేవ్(4068)ను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అభినందిస్తూ వైరా లాంటి ప్రాంతంలో ప్రతిభ గల విద్యార్థులను సానబడుతూ ఇంజనీరింగ్ మెడికల్ నందు అత్యున్నత ర్యాంకులు సాధించడంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తున్న యాజమాన్యాన్ని, అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు భూమేశ్వరరావు, సుమన్, ప్రిన్సిపాల్ భువన ప్రసాద్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపాల్ చైర్మన్ జైపాల్, మండల, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, పొదిల హరినాథ్, దార్న రాజశేఖర్, కర్నాటి హనుమంతరావు, ఫణితి శ్రీను, గుడిపూడి సురేష్ తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైరా మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు సోమవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా జూన్2 నుండి సెప్టెంటర్ 10 వరకు జరుగు వంద రోజుల యాక్షన్‌ప్లాన్ సంబంధించి ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు, మెప్మా టిఎంసి బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బి.వెంకట్రావు, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**ప్రజాపక్షం/ తల్లాడ :** మండల కేంద్రం తల్లాడలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్ వాజ్పేయి విగ్రహం వద్ద సోమ వారం నాయకులు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చల్లా నాగులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన అమరవీరుల సేవలను కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ గాదె కృష్ణారావు, బిజెపి సీనియర్ నాయకులు ఆపతి రామారావు, ఉద్దగిరి రామారావు, మల్లిడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి, పెరికి కిరణ్, తల్లపురెడ్డి భస్విరెడ్డి, సంగీతం సాయించద్, చౌడ నాగేశ్వరరావు, కటికి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీకి ప్రజలు ఎప్పడు రుణపడి ఉంటారు..



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ జాతీయ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి నిధులు ఉద్యోగాలు ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు అందరికి అందించడమే లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధికి ప్రతిఒక్కరూ రుణపడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి క్యాదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ జైపాల్, మండల, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరరెడ్డి, ఏదునూరి సీతారాములు, ఎస్సై రామారావు, మచ్చా బుజ్జి, బిడికె.రత్నం, కట్ల సంతోష్, వీరంశెట్టి సీతారాములు, దారన రాజశేఖర్, ఫణితి శ్రీను, కర్నాటి హనుమంతరావు, పొదిలి హరినాథ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో భూభారతి సర్వే ప్రారంభించనున్న మంత్రులు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండలంలో భూ భారతి సర్వే కార్యక్రమాన్ని మంగళవారం డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామంలో మంగళవారం డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కతో మంత్రులు కలిసి భూభారతి సర్వే కార్యక్రమాన్ని ఉదయం 10గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, రైతులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- ఐడిఓసిలో అమరులకు నివాళ్లు అర్పించి జాతీయ జెండా ఎగురవేసిన కలెక్టర్
- ఎస్‌పి కార్యాలయంలో రోహిత్ రాజ్ జెండా అమరులకు నివాళి
- పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐడిఓసిలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ అమరవీరులకు నివాళ్లర్పించి, జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం గానీ పైరవీలకు గానీ ఆస్కారం లేదన్నారు. ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి రోహిత్ రాజ్ అమరుల త్యాగాలను తలుచుకుంటూ నివాళ్లర్పించారు. కోర్టు ప్రాంగణంల మువ్వెన్నల జెండాను న్యాయమూర్తి వసంత ఎగురవేశారు.ఈ సందర్భంగా గౌరవవందనం స్వీకరించిన ఆయన జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ జిలాల్లో శాంతి భద్రత పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహాయ సహకారాలు అందించాలని, నిజమైన



తెలంగాణ ఫలాలు అందరి దరికి చేరేందుకు పోలీసులుగా తమ పాత్రతాము పోషిస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లా పాత గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో కార్యాలయం ఇంచార్జ్ ఎం నవీన్ జాతీయజెండాను ఎగురవేశారు. భద్రాచలంట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ ఎస్సై, రామాలయం సిఆర్‌ఓ కార్యాలయంలో ఇఓ రమాదేవి, భద్రాచలం ఎంఎల్‌ఏ కార్యాలయంలో ఎంఎల్‌ఏ తెల్లం వెంకట్రావు జాతీయ జెండాలు ఎగురవేశారు. అదే విధంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవవేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

**ప్రజాపక్షం/దమ్మపేట:** అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు. ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ శైలిపై అవగాహన కల్పించేందుకు ఈ మోడల్ హౌస్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత ఇంటి కలను నెరవేర్చుకొనే అర్హులైన లబ్ధిదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణ సూచనల కోసం ఈ మోడల్ హౌస్ ఉపయోగకరంగా మారనుందన్నారు. ఎంపికైన ప్రతిఒక్కరు ఈ నమూనాను పాటు ప్రభుత్వం నిర్దేశించిన కొలతలను అనుసరించి తమ ఇండ్లను నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేదలకు నివాస హక్కు కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు విడతల వారీగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, ఎమ్మార్వో



భగవాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వాసం రాణి, పిఏసిఎస్ ఛైర్మన్ ఎల్లిన రాఘవరావు, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కండి




**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ఏరియాలో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పివి కాలనీ, రామాలయం కూడలిలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెస్సార్ జయశంకర్ విగ్రహానికి, అలాగే డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి కూడా పూల మాలలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు, కొమరం భీమ్, చాకలి ఆయిలమ్మ విగ్రహాలకు కార్యక్రమ ముఖ్య అతిధి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, ఇతర గౌరవ అధికారులు, గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం యూనియన్ల ప్రతినిధులు పూల మాలంకృతులను చేసిన

**జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**

పిమ్మట ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిఎం కార్యాలయ ఆవరణలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో భాగంగా గాంధీజీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి, ప్రొఫేసర్ జయశంకర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఏరియా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వై. రాంగోపాల్, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటియూసి వి. కృష్ణం రాజు, వైస్ ప్రెసిడెంట్ ఐఎన్‌టియూసి, మధన్ నాయక్, బ్రాంచ్ సెక్రటరీ సిఎంఓఏఐ మణుగూరు బ్రాంచ్, సింగరేణియులకు, వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, పిఓ ఎంఎన్‌జిఓసి శ్రీనివాస చారి, ఏజుఎం (ఐఈడి) కే వెంకట్ రావు, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, డిజిఎం(ఫైనాన్స్) ఎం.అనురాధా, ఏరియా రక్షణ అధికారి వెంకట రామరావు, డా. శేష గిరి రావు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, వి. రామేశ్వర రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి కే.శ్రీనివాస్, ఎస్ఈ (సివిల్) బివి ఎస్‌ఎన్ పాత్రుడు, డివై ఎసీ (సివిల్) డివిఎస్‌ఎన్ ప్రవీణ్, ఇతర ఉన్నత అధికారులు, అధికారులు, సేవ సెక్రటరీ షాకీర బేగమ్, పిఏ టు జిఎం ఆర్. రాంబాబు, ఇతర యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సేవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నివారిద్దాం.. ప్రకృతిని పరిరక్షిద్దాం..

**ప్రజాపక్షం/పినపాక:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం రోజున తేజస్వి ఎఫ్‌ఆర్‌ఓ, తన సిబ్బందితో కలిసి జానంపేట గ్రామ సమీపంలో గల ఆర్ ఎఫ్ ఏరియాలో ఉన్న ప్లాస్టిక్ ను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ అడవి పరిమళం గుండెలను తాకకపోతే జీవితానికి అర్థం ఉంటుందా? ప్రకృతి మన జీవితానికి ఊపిరిలాంటిది అన్నారు. పచ్చదనం లేకపోతే మన ఊపిరి ఆగడం ఖాయం అన్నారు. గాలిలో తేమ లేకపోతే జీవం ఉండదు. పచ్చని చెట్టు నీడ లేకపోతే మనిషి మనుగడ లేదు. ప్రకృతిని కాపాడుకోవాలనే తపన నుండే పర్యావరణ దినోత్సవం ఆవిర్భవించిందని, ప్రతి సంవత్సరం జూన్



మాసంలో నిర్వహిస్తూ ఉంటామని తెలియజేశారు. అనంతరం ప్లాస్టిక్ నష్టాలపై వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ వెంకటేశ్వరరావు, ఎఫ్ ఎస్ ఓ లు, ఎఫ్బి ఓలు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ రైతులకు కేంద్రం షాక్

**-తీవ్రంగా ఖండించిన సిపిఐ**

**ప్రజాపక్షం/దమ్మపేట:** ఆయిల్ ఫామ్ రైతులకు కేంద్ర ప్రభుత్వం సుంకం రూపంలో నెత్తిన పిడుగు వేసింది. ప్రస్తుతం 27.5 శాతం ఉన్న ముడి పామాయిల్ దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించింది. ఈ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మండల సిపిఐ రైతు విభాగం, సీపీఐ మండల సమితి పూర్తిగా ఖండించింది. కేంద్ర ప్రభుత్వం సుఖాన్ని తగ్గించడం వల్ల పామాయిల్ తో పాటు ఇతర నూనెలు దిగుమతి ఇతర దేశాల నుంచి పెరిగి స్థానిక రైతులకు తీవ్ర నష్టం వాటిలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులు పట్టించుకోకుండా సుంకాలను తగ్గించడం పై మండిపడ్డారు. ఒక రకంగా చెప్పాలంటే 27.5% ఉన్న సుంకాన్ని 10 శాతం తగ్గించి 17.5% చేయటంతో ఎఫ్ ఎఫ్ బి గెలధర టన్నుకు సుమారు 3 నుంచి 4 వేలు కోతపడే అవకాశం ఉండటంతో రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు పామాయిల్ వేయండి అని రైతులను ప్రోత్సహిస్తూ మరోవైపు ఇలాంటి దుశ్చర్యలు చేస్తూ పామాయిల్ రైతుల నడ్డి విరుస్తుంది అని అన్నారు. తక్షణం ముడి పామాయిల్ పై కేంద్ర ప్రభుత్వం 10% సుంకం తగ్గించండి వెనక్కి తీసుకొని సుంకాన్ని 40 శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు.

# భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

**ప్రజాపక్షం/కల్లూరు:** ఆర్డీవో రాజేంద్ర భూభారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆర్డిఓ రాజేంద్ర తెలిపారు. కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 6 మండలాలలో 12 బృందాలుగా వీడి గ్రామపంచాయతీ, పాఠశాలల ఆవరణలో తహశీల్దార్‌ల అధ్యక్షతన ఈ రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ఆర్డిఓ పేర్కొన్నారు. మూడో తేదీ నుండి 21వ తేదీ వరకు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెవెన్యూ సదస్సులు తహశీల్దార్ అధ్యక్షతన జరుగుతాయని ఆయా మండలాల్లో డిప్యూటీ తహశీల్దార్లు రెండు బృందాలుగా వీడి రెవెన్యూ సదస్సులలో రైతులు వద్ద నుంచి ఫిర్యాదులు వినతులు సేకరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సదస్సులు అనంతరం వాటిని ఆన్లైన్లో పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. 2020 అక్టోబర్ ముందు సాదా బైనామలో దరఖాస్తులు చేసుకున్న వారికి వాటిని పరిశీలిస్తున్నట్లు ఈ సమస్యలు సాధనకు రెవెన్యూ సదస్సులు అనంతరం పరిష్కార మార్గాలు చూపిస్తామని పేర్కొన్నారు. ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో తహశీల్దార్ ఆధ్వర్యంలో అధ్యక్షతన జరుగుతున్నట్లు ఈ రెవెన్యూ సదస్సులకు మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్లు ప్రత్యేక అధికారులు ఈ సదస్సులను పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుల సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే వెంటనే నేరుగా తమ కార్యాలయంలో సంప్రదించవచ్చని వివరించారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/పినపాక:** మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద, రాజకీయ పార్టీ కార్యాలయ వద్ద సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఏడిఏ తాతారావు, ఎంపీడీవో సునీల్ కుమార్, రక్షక భటుల నిలయంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజ్ కుమార్, తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో, వివిధ పార్టీ కార్యాలయాల వద్ద ఆ పార్టీల మండల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరులకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా పాఠశాలల్లో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

# న్యాయం చేయండి...!

**గైనకాలజిస్ట్, రేడియాలజిస్టులపై**

**కలెక్టర్, డి డీఎంహెచ్వో కు ఫిర్యాదు చేసిన బాధితులు**




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** గత కొన్ని రోజుల క్రితం రిపోర్టులు తారుమారు జరిగిన సంఘటనపై ప్రజాపక్షంతో పాటు పలు వార్తా పత్రికలలో కథనాలు వచ్చిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటకు చెందిన గర్భిణి పందూరి అనూష భర్త , పందూరి కిరణ్ సోమవారం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, డి ఎం హెచ్ ఓ కళావతి బాయ్ లకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. రిపోర్టులు తారుమారు కావడంతో, వైద్యురాలు రాసిన మందులు వాడిన తన భార్య తీవ్ర అస్వస్థతకు గురి కావడమే కాకుండా కడుపులో నొప్పితో బాధ పడుతుందని, కడుపులో ఉన్న బిడ్డకు ఏదైనా జరిగితే పూర్తి బాధ్యత గైనకాలజిస్ట్ లలిత కుమారి, రేడియాలజిస్ట్ రాకేష్ లదే పూర్తి బాధ్యతని, తప్పుడు రిపోర్టులు ఇచ్చిన రేడియాలజిస్ట్ రాకేష్ పై, రిపోర్టులు చూడకుండా మందులు రాసిన గైనకాలజిస్ట్ లలిత కుమారిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు కిరణ్ తెలిపారు. ఆరు నెలల గర్భవతి అయిన తన భార్యకు, 9 నెలల గర్భవతి అయినా జ్యోతి వాడవలసిన మందులు రాయడంతో, కడుపులో పెరుగుతున్న బిడ్డకు నష్టం జరిగే అవకాశం ఉందనే అనుమానం కలుగుతుందని తక్షణమే ఈ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ ఫిషరీస్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఫణితి సైదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నర్సింహారావు, ఉపాధ్యాయులు బీరెల్లి రామకృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆది రజిని, కోటేశ్వరరావు, అంగన్‌వాడీ ఫాతిమా, సీతమ్మ, నీలమ్మ, ఫాతిమా, హుస్సేన్‌బి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక భారమైన ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం

**-రైతులకు రూ. 35వేల కోట్ల నిధులు అందించాం**
**-పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు**
**-రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మల**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గత పాలకులు రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలోని భక్తరామ దాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఖమ్మం నియోజక వర్గ స్థాయి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజా ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఖమ్మం నియోజక వర్గ వార్షిక నివేదికను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ పోలీస్ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు, మహిళలు ప్రజల అవసరాల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ ఒక సామాన్యుల ప్రజల్లో కలిసిపోతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ఏ రకంగా అమలు చేస్తే జిల్లా ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆలోచించి మానవతా కోణంతో కలెక్టర్ నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. ఏడాది కాలంలో ప్రజల్లో కలెక్టర్‌గా మంచి పేరు సంపాదించారని ప్రశంసిస్తూ అభినందించారు. ఖమ్మం నియోజక వర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలపై రూపొందించిన నివేదిక ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ప్రజల ఆకాంక్షల మేరకు నూతన పథకాలను మహిళలు, రైతులు, యువకులు కేంద్రంగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గత పాలకుల నుంచి వచ్చిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. ఏడాది కాలంలో రైతులకు రూ. 35వేల కోట్లకు పైగా నిధులు నేరుగా అందించామన్నారు. ప్రస్తుతం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, ఇతర ఎరువులు సబ్సిడీపై రైతులకు అందిస్తున్నామన్నారు.అభివృద్ధి కోసం ఏడాదికి ప్రభుత్వం రూ. 40వేల కోట్లు ఖర్చు చేస్తుందని దీనిని సక్రమంగా వినియోగించుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకు గ్యాస్ సిలెండర్ సరఫరా చేస్తున్నామన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేసి రైతులకు నీటిని అందిస్తామని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు డివిజన్, వార్డు పరిధిలో ప్రభుత్వం ద్వారా ఎవరికి ఎలాంటి లబ్ధి జరిగిందో వివరాలు సేకరించాలన్నారు. పేద ప్రజలు ప్రభుత్వం పై పెట్టుకున్న విశ్వాసం నెలకొల్పేలా పాలన సాగాలన్నారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయిపుడితే పండుగ వాతావరణం ఉండాలనే లక్ష్యతో మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని ఖమ్మంజిల్లాలో గత 12 వారాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా అధికారులు ఆడపిల్ల పుట్టిన ఇండ్లకు వెళ్లి స్వీట్ బాక్స్ అందించి తల్లిదండ్రులను సన్మానించడం ద్వారా అమ్మాయి పుట్టడం ఒక అదృష్టంగా భావించేలా కృషి చేస్తున్నామన్నారు. ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం క్రింద వినూత్న కార్యక్రమాలను అమలుచేస్తున్నామని తెలిపారు. స్త్రీ టీస్టాల్, షీరాక్స్ సెంటర్, క్యాంటీన్ వంటి నాలుగు వేలకు పైగా వ్యాపార యూనిట్లను మహిళా సంఘాల ద్వారాఏర్పాటు చేశామని తెలిపారు. ఇటీవల ఖమ్మం మహిళా మార్ట్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించామన్నారు. రికార్డు స్థాయిలో జిల్లాలో వరి సాగు జరిగిందని 300 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు రెండు సీజన్లకు కలిపి రూ. 150 కోట్లకు పైగా సన్నరకం ధాన్యానికి బోనస్ అందించామన్నారు. రేషన్ ద్వారా ప్రజలకు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు. లాభదాయక వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పి సిఈవో దీక్షారైనా తదితరులు ప్రసంగించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. మహిళా సంఘాలకు రూ. 10కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కును మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లా, డిప్యూటీ సిఈవో నాగపద్మజ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ముగిసిన అంకమ్మతల్లి జాతర

**-కోలాహలంగా తరలివచ్చిన భక్తులు**
**-అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కూనంనేని**



**ప్రజాపక్షం/సుజాతనగర్:** భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారామై యున్న కొర్లపాటి అంకమ్మ దేవి మహా లక్ష్మమ్మ జాతర మహోత్సవం గత వారం రోజుల నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకుని సోమవారంతో ముగిసిం ఎడ్ల ప్రభ బండ్లతో అందంగా అలంకరించినటువంటి ట్రాక్టర్లతో దూర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. శివశక్తుల పూనకాలు, మంగళ వాయిద్యాలు, డబ్బు చప్పుళ్లతో అంకమ్మ తల్లి కి జై అంటూ నామ స్మరణలతో రాఘవపురం గ్రామమంతా మారు మ్రోగిపోయింది. 300 సంవత్సరాల చరిత్ర కలిగిన అమ్మవారు మహిమాన్వితమైన తల్లిగా భక్తుల నమ్ముతున్నారు. ఆ గ్రామంలో ప్రతి రెండేళ్లకు ఒకసారి గ్రామస్తులంతా సమన్వయంతో అంకమ్మ మహాలక్ష్మమ్మ జాతరను నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు చొప్పకట్ల జనార్ధన్ శర్మ శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు, గ్రామోత్సవం, నవగ్రహ హోమాలు గ్రామ దేవత ఆహ్వానము, తీర్థ ప్రసాదాలు, వినియోగము పూజా కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చివరి రోజు సోమవారం ప్రాత ఃకాలార్చాన, కుంకుమార్చన, శివార్చన, మహాలక్ష్మమ్మ గుడి దగ్గర బండారం అంకమ్మ వద్దకు తీసుకువచ్చారు. అంకమ్మ మహాలక్ష్మి ఉద్వాసనలు కొర్ర బండి పూజ ద్వారా అమ్మను సాగనంపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇంతటితో జాతర మహోత్సవం ముగిసింది. సుజాతనగర్, చంద్రుగొండ, జూలూరుపాడు, కొత్తగూడెం, పాల్వంచ మండలాలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భక్తులు వేలాదిగా తరలివచ్చారు. చుట్టుపక్కల గ్రామాలలో బంధువులు రావడంతో కుటుంబ సభ్యులలో పండగ వాతావరణం నెలకొంది. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబిర్ పాషా సిపిఐ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. రాఘవపురం అంకమ్మ మహాలక్ష్మమ్మ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆదేశాలతో చుంచుపల్లి సిఐ రాయల వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్సై మాలోత్ రమాదేవి, చుంచుపల్లి ఎస్సై రవి, పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/అశ్వాపురం:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య నేతృత్వంలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి, అభివాదం చేస్తూ అరవై ఏళ్ళ తెలంగాణ ప్రజల కళలను సాకారమయ్యేలా అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, స్మృతి నివాళులర్పించి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించిన తల్లి సోనియమ్మకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలో తెలంగాణ నినాదాలతో జై కొట్టారు. ఈకార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విజయకేతనం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షా ఫలితాల్లో ఖమ్మం శ్రీచైతన్యకు ఆలిండియా తొమ్మిదవ ర్యాంకుతో పాటు వెయ్యి లోపు 34 ఆలిండియా ర్యాంకులతో ఆల్‌టైమ్ రికార్డు సృష్టించి విజయకేతనం ఎగురవేసింది. సోమవారం ప్రకటించిన ఫలితాల్లో హెచ్. జశ్వంత్‌రామ్ తొమ్మిది, ఎస్‌వి వీరభద్రం 92, బి. లింగేష్ 144, వి. కుషల్ 165, బి. విక్టోరియా 199, బి. జయంత్ 221, ఐ. అను 258, ఎం. జ్ఞానతిక్ లక్కీ 270, డి. అంకిత 272, జి. కార్తీక్ 330, డి. రూపేష్ 370, ఎన్. జాస్మిత 375, బి. వరుణ్ సాయి 383, హెచ్ జీవన్ 456, బి. మృదున 478, జి. ఉదయ్‌కృష్ణ 502, జి. అమృతహాసిని 527, బి. సిద్ధు 538, బి. సిద్దార్థ్ 560, బి. వంశీ 598, జే. లహరి 602, జి. రాహుల్ 664, బి. మహేష్ 673, టి. రోహిత్ 677, బి. పండు చరణ్ 761, ఎల్. మనోజ్‌కుమార్ 768, ఎం. లోకేష్ 847, బి. సుజిత్ 850, జే. మాయావతి 870, హెచ్‌ఎస్ చరణ్‌తేజ 882, వి. ప్రణతి 897, ఈ. శ్రీకర్ 921, బి. మురళి 928, టి. జశ్వంత్ కుమార్ 947, బి. లావణ్య 1007 వంటి ర్యాంకులు సాధించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు మాట్లాడుతూ మారుతున్న పరీక్షా విధానాలకు అనుగుణంగా విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే తులనాత్మక విద్యా ప్రణాళికతో పాటు రాష్ట్రంలోనే బెస్ట్ అనదగ్గ లెక్చరర్లచే విద్యాబోధనను అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను వారు అభినందించారు. అకాడమిక్ డైరెక్టర్లు బి. సాయిగీతిక, డిజిఎం సిహెచ్ చేతన్ మాథుర్, ఎగ్జిక్యూటీవ్ డిన్ వర్మ, డిన్ కృష్ణ, ఏజిఎంలు బ్రహ్మం, ప్రకాష్, గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నీటి తొట్టిలో పడి చిన్నారి మృతి



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** నీటి తొట్టిలో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రేగులచలక గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన సత్తి నరేష్ వినోదకుమారి దంపతుల పెద్ద కుమార్తె సత్తి శ్రీరాజవి (5) సోమవారం ఉదయం ఆరు గంటల సమయంలో ఆడుకుంటూ ఇంటి పరిసరాల్లో ఉన్న నీటి తొట్టిలో ప్రమాదవశాత్తు పడింది. శ్రీరాజవి కనిపించక పోవడంతో తల్లిదండ్రులు చుట్టు పక్కల పరిసరాలు వెతికినా కనిపించ లేదు. చివరకు నీటి తొట్టిలో పరిశీలించగా అప్పటికే చిన్నారి ప్రాణాలు విడిచింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ ఉస్మాన్‌షరీఫ్ తెలిపారు. శ్రీరాజవి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాఘవరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో శాంతారావు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రాంకుమర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ సోమేశ్వరరావు, రైతు వేదికలో అనిల్, అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శులు, భగత్‌సింగ్ సెంటర్‌లో మాజీ వైస్ ఎంపీపీ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్యలు జాతీయ పతాకం ఆవిష్కరించారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. రాష్ట్ర ఆవతరణ ఆవశ్యకత ను వివరించారు. మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు కార్యాయలంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పార్టీ నాయకులు శాఖమూరి రమేష్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ, తహశీల్దార్ కార్యాలయాలలో జెండా ను ఎగురవేశారు. ఆయా పంచాయతీ కార్యాలయాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ఇల్లెందు:** మా కొలువులు మాగ్గావాలే, కేసీఆర్ సచ్చుడో..తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఎంతోమంది పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ రాష్ట్ర చిరకాల స్వప్నం పూర్తయిందని మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ పట్టణంలోని జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ హాజరై రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపి నేటితో 11సంవత్సరాలు పూర్తి చేసుకుని దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, లకావత్ దేవీలాల్, అజ్మీరా భావ్‌సింగ్, ఎర్రబెల్లి కృష్ణయ్య, రామ్‌లాల్ పాసీ టీబీజీకేఎస్ నాయకులు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.